విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ప్రభుత్వంతో పోరాడి విజయం సాధించిన అంగన్‌వాడీలకు జేజేలు

విశాలాంధ్ర - విశాఖ: రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని గత 43 రోజులగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు ప్రభుత్వంతో పోరాడి విజయం సాధించారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖపట్నం జిల్లాకు సంబంధించిన భీమిలి, పెందుర్తి, విశాఖ అర్బన్ ప్రాజెక్టులకు చెందిన అంగన్‌వాడీ ఆయాలు, టీచర్లు విజయత్సోవ సభ నిర్వహించారు. యూనియన్ అధ్యక్షురాలు వై.తులసీ అధ్యక్షతన జరిగిన విజయోత్సోవ సభలో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమెకెసీ, ఐద్వా, పిఓడబ్ల్యు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో అంగన్‌వాడీల పోరాటం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఒత్తిడులు చేసినా, నిర్బంధాలు పెట్టిన చలో విజయవాడకు వేలాది మంది చేరుకున్నారన్నారు. అరెస్టులకు లాఠీ చార్జీలకు బెదరకుండా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. అంగన్‌వా డీలందరినీ విధుల నుండి తొలగిస్తున్నామని క్రొత్త వారిని జాయిన్ చేయించుకుంటామని ప్రకటించిన ప్రభుత్వం చివరికి దిగరాక తప్పలేదన్నారు. ఈ విజయోత్స సభలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు బృందావతి, అధ్యక్షులు వై.తులసీ, కార్యదర్శి ఎల్.దేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ శోభా రాణి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి శ్యామల, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.ఎం. శ్రీనివాసరావు, ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఏఐటీయుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం మన్మధరావు,జి ఎస్ జె అచ్యు తరావు, ఐఎఫ్‌టియుసి కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎం.పైడిరాజు, ఎం.జగ్గునాయుడు, ఎం సీపీఐ (ఎన్ డి) వై.కొండయ్య, కె.శంకరరావు, ఎస్ కె రెహమాన్, ఈశ్వ రమ్మ, ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ, పిఓడబ్ల్యు కార్యదర్శి ఎం. లక్ష్మిలతో పాటు బి.జగన్, ఆర్.ఎస్.ఎన్.మూర్తి, వడాల గోవిందు, ఎం.సుబ్బారావు, ఏఐటీయూసీ నేత కాసుబాబు, పి.వెంకటరావు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. కళాకారులు విజయోత్సవ గీతాలను ఆలపించగా అంగన్‌వాడీలు నృత్యాలు చేసారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు ఆదర్శం

విశాలాంధ్ర - అరకులోయ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలతో పాటు జాతీయ సేవా పథకం, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, అధ్యాపకులు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.పుష్పరాజు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.కొండబాబు, ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, యం.అనితకుమారి, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, ఎస్.రాజు, వి.కామేశ్వ రరావు, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

మల్కాపురం: భారత స్వతంత్ర సంగ్రామంలో సుభాష్ చంద్రబోస్ కీలకపాత్ర వహించారని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించి మాట్లాడారు. సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తి అని, ధైర్య సాహసాలకు పెట్టింది పేరని అన్నారు. సమావేశంలో సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు పెదగంట్యాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, నాయకులు గోక్యాడ ముత్యాలు, ములకలపల్లి పెంటయ్య, అండి బోయిన రాము నాయుడు, ఊరుకుటి వెంకటరావు మొల్లి అప్పారావు, బస అప్పల రెడ్డి, కాకినాడ అప్పల రాజు, మొల్లి సోము నాయుడు, మొల్లి అక్తర్ (రమణ), యేళ్లంకి రమణ, మొల్లి రమణ, వనుము అప్పల రాజు, రాజు, నక్క సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అప్పల నరసింహరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - భీమిలి: విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ, నీతి నిజాయితీ గల రాజకీయాలను భీమిలి నియోజకవర్గం ప్రజలకు బహుమతిగా అందించిన గొప్ప దార్శకుడు మాజీ, టీడీపీ సీనియర్ నేత అప్పలనరసింహ రాజు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వ్యాఖ్యానించారు. రాజసాగి దేవి ప్రసన్న అప్పలనరసింహ రాజు 73వ జన్మదినం సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు టీడీపీ నాయకులు పాండ్రంగిలో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మారోజు సంజీవకుమార్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కంచెర్ల కామేష్, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు తుపాకుల సంతోష్ రాజ్, కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాస్టర్, సత్య శ్రీనివాసరావు, పీరుపిల్లి రాజు, బోని సురేష్, వాసువల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - పరవాడ: జీవీఎంసీ 79వ వార్డు పరిధి గ్రామాల్లో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ మంగళవారం పర్యటించి ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న రోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. లంకెలపాలెం ఆర్కే లేఅవుట్‌లో జీవీఎంసీ నిధులు రూ.19.65 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు, పశువుల ఆసుపత్రి ఎదురుగా విరోతి దొడ్డిలో 19.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ లకు, బీసీ కాలనీ, కర్రి వీధి, కరణం వీధులలో జీజీఎంపి రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.20 లక్షలతో తలపెట్టిన సిసి రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అలాగే దేశపాత్రునిపాలెం పరిధి శేషాద్రినగర్‌లో జీవీఎంసీ నిధులు రూ.39.85 లక్షలతో తలపెట్టిన ఎస్.డబ్ల్యు డ్రైన్ లకు, సాయినగర్ కాలనీలో రూ.19.65 లక్షలతో తలపెట్టిన సిసి రోడ్డు, డ్రైన్ లకు, పోలమాంబ గుడి వద్ద జీజీ ఎంపి రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.10.20 లక్షలతో తలపెట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలంధ్ర - అచ్యుతాపురం: యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరావు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగరావు అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేరుగు బాపునాయుడు, కాండ్రేగుల సూర్యనారాయణ, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, లాలం నాగేశ్వరరావు, పుల్రే శ్రీను, కర్రీ రమణ, కూనిశెట్టి రమణ, ధర్మిరెడ్డి నాయుడుబాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మామిడి శివ అప్పారావు, ఐటీడీపీ ఇన్‌చార్జి చిన్నయ్యనాయుడు పాల్గొన్నారు.

అప్పన్న ఖజానాకు బహిరంగ వేలం ద్వారా రూ.52.40 లక్షలు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఖజానాకు బహిరంగ వేలం ద్వారా రూ.52, 40,816 లక్షలు ఆదాయం చేకూరిందని కార్యనిర్వ హణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. కొండపైన చెప్పులు భద్రపరుచు కొనుటకు కొండక్రింద రూ.51,72,116, కొండక్రింద శ్రీదేవి కాంప్లెక్‌లో దుకాణం నెం1. రూ.11,900/-, దుకాణం

నెం. 7. రూ.11,600/-, దుకాణం నెం 11. రూ.11,900, దుకాణం నెం 12. రూ.11, 300/-, దుకాణం నెం.13. రూ.11,000/-, దుకాణం నెం14 . రూ.11,000/-లకు ఆయా గుత్తేదారులు హెచ్చు పాటదారులుగా నిలిచా రన్నారు. ఈ వేలంలో ఇన్‌చార్జ్ ఏ.ఈ.ఓ పి.నరసిం గరావు, సూపరిండెంట్ రాజ్యలక్ష్మి, జిల్లా దేవాదాయ శాఖ డిసి కార్యాలయం నుండి చిన్న దేవాలయాల కార్యనిర్వహణాధికారి నీలిమ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా సామాజిక సమతా సంకల్ప యాత్ర

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జాతికి స్ఫూర్తి ప్రధాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. సామాజిక సమతా సంకల్పం పేరిట మానవహారం కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక రామా టాకీస్ వద్ద జరిగింది. అనంతరం అంబేద్కర్ భవన్ వరకు కొనసాగిన సమైక్యత ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి, పోరాటం భావి తరాలకు అందిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ప్రముఖ వక్త, యూపీఎస్సీ మెంబర్, ద్రవిడ యూనివర్సిటీ విశ్రాంత ఛాన్సలర్ ఆచార్య కె.ఎస్.చలం, ఏయూ ఆంత్రోపాలజీ హెచ్ఓడీ ఆచార్య సత్యపాల్, ఏ.యు. పొలిటికల్ సైన్స్ ప్రొ డా.వీర్రాజు, రాష్ట్ర రెల్లి కార్పొరేషన్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్లు మధు సూధనరావు, భాస్కర రావు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.రామా రావు, డీఎల్డీవో ఆర్.పూర్ణిమాదేవి, డీఈఓ చంద్రకళ, డీవీఎంసీ మెంబర్లు బొడ్డు కళ్యాణరావు, పూడి మల్లేశ్వరరావు, బూసి వెంకటరావు పాల్గొన్నారు.

దేశం కోసం పోరాడిన సమరయోధుడు నేతాజీ

సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నర్సీపట్నం శ్రీ కృష్ణ ప్యాలెస్‌లో భారత జాతీయ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం సైబర్ నేరాలు విద్యార్థులపై ప్రభావం, నేటి విద్యా వ్యవస్థ పై నూతన విద్యా విధానం ప్రభావం అంశాలపై సదస్సు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు మాజీ క్షేత్రపాల్, సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ యువజన నాయకులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన గొప్ప సమరయోధుడని, భారతీయ సివిల్ సర్వీస్‌లో 4వ ర్యాంక్ సాధించి ఉద్యోగానికి రాజీనామా చేసి భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసిభారత స్వతంత్రం కోసం పోరాడి మరణం లేని స్వాతంత్ర్య సమర యోధుడుగా పేరు పొందిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం విద్య ప్రైవేటీకరణ దిశగా పోతుందని పూర్తిగా వ్యవస్థ మార్పు పేరుతో నిర్వీర్యం చేసి ఈ దేశంలో ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ఉందని అన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా మద్దతు తెలుపుతూ దేశంలో ఏ రాష్ట్రంలోని అమలు చేయకపోయినా మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో అమలు చేసి అటు విద్యార్థులకు, ఇటు అధ్యాపకులకు కూడా ఈ విద్యా విధానం అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాబ్జీ, ఫణీంద్ర కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాని ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: నాల్గవ విడత ఆసరా కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతా రామరాజు జిల్లాలో 85167 మంది సభ్యులున్న 8664 స్వయం సహాయక సంఘాల పొదుపు ఖాతాలకు రూ.34.06 కోట్లు ఆసరా నగదును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జమ చేసారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఆసరాను సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. అరకు నియోజక వర్గం పరిధిలో 2295 స్వయం సహాయక సంఘాలకు రూ.7.67 కోట్లు, పాడేరు నియోజక వర్గంలో స్వయం సహాయక 1521 సంఘాలకు రూ.6.25 కోట్లు, రంప చోడవరం నియోజక వర్గంలో 4848 స్వయం సహాయ సంఘాలకు రూ. 20.14 కోట్లు నగదు జమ చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డి.ఆర్.డి.ఏ. పి.డి. వి.మురళి, పలువురు వెలుగు సిబ్బంది, స్వయం సహాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కశింకోట: మెరుగైన జీవనోపాధి కోసం డ్వాక్రా మహిళలు వైఎస్సార్ ఆసరాను సద్వినియోగ

పరచుకోవాలని మండల ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు అన్నారు. రుణమాఫీ నాలుగో విడత విడుదల సందర్భంగా స్వయం సహాయక బృందాల మహిళలకు మండలంలోని తేగాడ, కొత్తపల్లి బుచ్చయ్యపేట, ఉగ్గిన పాలెం గ్రామ మూడు సచివాలయాల్లో ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు ఆధ్వర్యంలో మహిళా అవగాహన సదస్సులు మంగళవారం నిర్వహించారు. మండలంలోనే 1537 డ్వాక్రా సంఘాలలో 16,830 మంది సభ్యులకు నాలుగో విడతగా 13 కోట్ల 27 లక్షల 88 వేలు విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కరకు సోము నాయుడు, తేగాడ సర్పంచ్ నీటి పల్లి ఈశ్వరమ్మ, యువజన నాయకులు దివాకర్, అద్దేపల్లి శ్రీను, సాంసన్, ఎంపీటీసీలు, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలోని 34,944 స్వయం సహాయక సంఘాలకు చెందిన

3,63,479 మంది మహిళలకు రూ.273 కోట్ల 56 లక్షలు వైయస్సార్ ఆసరా జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మహిళా సంఘాల వారికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు విడతలుగా 34,944 సంఘాలకు రూ.1092.94 కోట్లను అందించినట్లు చెప్పారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనంతపురం జిల్లా ఉరవకొండలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభను అందరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో వైస్ జడ్పీ బి.వరాహ సత్యవతి, డిఆర్‌డీఏ పథక సంచాలకులు శచీదేవి, ఏపీడీ డైజీ, మెప్మా పథక సంచాలకులు సరోజిని, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విభజనతో ఆంధ్రులకు ద్రోహం

కాంగ్రెస్, బీజేపీలను బంగాళాఖాతంలో కలపాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: కాంగ్రెస్, బీజేపీ పార్టీలను బంగాళా ఖాతం లోనికి తరిమికొట్టాలని దళిత బహుజన పార్టీ ఏపీ రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా, హైదరాబాద్‌ను తెలంగాణకు అప్పజెప్పి ఆంధ్రులను కట్టు బట్టలతో హైదరాబాద్ నుండి తరిమేసిన ఆనాటి కాంగ్రెస్ కేంద్ర సర్కార్, ఆంధ్రా ఎంపీలను పార్లమెంట్ నుండి బయటకు వెళ్లగొట్టి తలుపులు మూసి రాష్ట్ర విభజన చేసిన సోనియా, రాహుల్ గాంధీలకు, పార్లమెంట్లో మద్దతు ఇచ్చిన బీజేపీ పార్టీలు రాజకీయ గర్భ శత్రువులని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో ప్రత్యేక హెూదా, ఆర్థిక నిధులు ఆంధ్రాకి

కేటాయించాలని ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీ తరుపున మాట్లాడటానికి షర్మిలకు సిగ్గు ఉందా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి కొత్త బిచ్చగత్తెను తీసుకొచ్చిందన్నారు. సీఎం జగన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఇద్దరూ కలిసి రాజకీయ డ్రామాలకు తెరలేపారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పి షర్మిల చేసే రాజకీయ డ్రామాలను ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు.

బీసీలకు న్యాయం చేసిన పార్టీ టీడీపీ

రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాలాంధ్ర - యస్.రాయవరం: రాష్ట్రంలోని బీసీలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం మండలంలో రేవు పోలవరం గ్రామంలోని జయహెూ బిసి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టిన నుండి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాజకీయంగా, సామాజికంగా బీసీలకు స్థానం కల్పించడంతో రాష్ట్రంలోని అనేకమంది అభివృద్ధి చెందడం జరిగిందన్నారు.

వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నార న్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్య దర్శి లాలం కాశీనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ ఎంపీపీ వై.వినోద్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకటరాజు, గింజల లక్ష్మణరావు, అల్లు నరసింహ మూర్తి, పల్లెల బుజ్జి, గంపల అప్పన్న, చోడిపల్లి బంగారి, కోడా లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలో గీతం విద్యార్థులకు బహుమతి

విశాలాంధ్ర - మధురవాడ: దేశంలోని మడ అడవుల సంరక్షణలో భాగంగా అపోలో టైర్స్ సంస్థ ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన పర్యావరణ పోటీలలో గీతం విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పర్యావరణ శాస్త్రంలో బిఎస్సీ డిగ్రీ అభ్యసిస్తున్న విద్యార్థులు కె.దేవిశ్రీకళ్యాణ్, రామాయణం దూలే ప్రతిభను కనబరిచి 11 రాష్ట్రాల విద్యార్థులతో పోటీ పడి ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకున్నారని విద్యార్థులకు మార్గదర్శకం వహించిన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సురేష్ కుమార్ తెలిపారు. కాగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి, పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి వి.సరిత విద్యార్థులను అభినందించారు.

అంగన్వాడీ కార్మికుల విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 42 రోజులుగా చేపట్టిన సమ్మెను ఎట్టకేలకు విరమించారు. ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించడంతో స్థానిక మండల కేంద్రంలో అంగన్వాడీ కార్మికులు మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంగన్వాడీ కార్మికులు చేపడుతున్న ఆందోళన శిబిరంలో కేకును కట్ చేసి విజయోత్సవాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంఘం నాయకులు, సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్.బి.పోతురాజు, అంగన్వాడీ కార్మికుల సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండమ్మ, కె.సత్యవతి, జి.పవిత్ర పాల్గొన్నారు.

నేటి నుంచి ఎంఏఆర్ క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర - ఆనందపురం: వైసీపీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు మజ్జి అప్పారావు జ్ఞాపకార్థం ఎంఏఆర్ క్రికెట్ పోటీలు ఈనెల 24 నుండి ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో నిర్వహిస్తున్నామని వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు తెలిపారు. ఈ పోటీలను భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీను ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, ఎంపీపీ శారద ప్రియాంక, ప్రదీప్, జానకి, రామయ్య, భూపతి నాయుడు గౌతమ్, నందీశ్వరరావు, కిలారి సన్యాసప్పుడు పాల్గొన్నారు.

విలేకరికి బెదిరింపు కాల్

పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - కే.కోటపాడు: స్థానిక ప్రజాశక్తి విలేకరి శిల్పరిశెట్టి వెంకటరావును మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్ అసభ్య పదజాలంతో ఫోన్లో బెదిరించడంపై కె.కోటపాడు పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజకీయ విశ్లేషణలో భాగంగా మండలంలో టీడీపీ తీరుతెన్నులపై ఒక వార్త ప్రచురించడం జరిగింది. ఆ వార్తపై టీడీపీ అధ్యక్షుడు మహేష్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇటువంటి వార్తలు ప్రచురిస్తే ఊరుకునేది లేదని, నీ అంతు చూస్తానని అసభ్య పదజాలం ఉపయోగిస్తూ ఫోన్లో బెదిరించాడు. ఫోన్ కాల్ రికార్డ్ ఆధారంగా తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెంకటరావు తెలిపారు. ఇటువంటి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డివియం నాయుడు, నేమాల సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కుబిరెడ్డి రాధాకృష్ణ పోలీసులను కోరారు.

వీసీని అభినందించిన ఏఏఏ ఛైర్మన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సంఘం (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఏయూ ఉపకులపతిగా రెండవ పర్యాయం పదవీ బాధ్యతలు స్వీకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. పూర్వవిద్యార్థుల సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలను భవిష్యత్ కార్యాచరణలను ఆయనకు వివరించారు.

వృద్ధ దంపతులకు అండగా చేయూత వారియర్స్ ట్రస్ట్

విశాలాంధ్ర - చింతపల్లి: గడచిన ఐదేళ్లుగా వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న చంటిబాబు, పెదబుల్లి దంపతులకు చేయూత వారియర్స్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆ ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ అన్నారు. స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, ట్రస్టు సభ్యులతో కలిసి స్థానిక అంబేద్కర్ కోలనీలో సరైన గృహం, సరైన ఆదరణ లేక ఇబ్బంది పడుతున్న గంటేడ చంటిబాబు, పెదబుల్లి దంపతులను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఆ దంపతుల జీవనోపాధికై ప్రతినెలా 1000 రూపాయల ఆర్థిక సహాయం ఇస్తామన్నారు. జనవరి నెలకు సంబంధించి 1000

రూపాయల తక్షణ ఆర్థిక సహాయం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అర్చకుడు సాగిన జగన్ పంతులు, కటారీ సత్యనారాయణ, మద్దాల వివేక్, ఎం.దారబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతా



విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: ముంచింగిపుట్ మండల కిలగాడ కేజీబీవీ పాఠశాలలో కంప్యూటర్ ఇనస్ట్రక్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు అతిధి ఆలియాస్ పాంగి సరోజిని అన్నారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామానికి చెందిన పాంగి సరోజిని రాజకీయంలో చేరి ప్రజా సమస్యలపై పోరాడి ప్రజా సమస్యలు తీర్చేందుకు ఈనెల 24వ తేదీ ఆంధ్ర రాష్ట్ర పిసిసి నూతన అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్టు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలోని రెడ్డిపల్లిలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన వచ్చింది. జిల్లా వైద్య ఆరోగ్యశాధికారి జగదీశ్వరరావు శిబిరాన్ని పరిశీలించి పలు సోచనలు చేశారు. 521 మంది రోగులు పాల్గోని వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఇందులో 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరితో పాటు ఇద్దరని ప్రత్యక వైద్య విభాగానికి పంపించారు. కార్యక్రమంలో రేవిడి పీహెచ్‌సీ వైద్యాధికారిణి స్వప్న, జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, నాయుకులు శిరిగుడి ఆదిబాబ, ఈర్ల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో సీసీ కెమెరాలు ఉన్నా పట్టని వైనం

విశాలాంధ్ర - ఆనందపురం: ప్రభుత్వ స్థలంలో సీసీ కెమెరాలు పెట్టినా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. మా ఇష్టం అడిగే వారు ఎవరు... మేము ఇలానే చేస్తామని, ప్రభుత్వాధికారులకు ఏమైనా కొమ్ములు ఉంటాయా అనే ధోరణిలో కబ్జాదారులు చెలరేగిపోతున్నారు. వివరాల్లోకెళ్తే ఆనందపురం రెవెన్యూ పరిధిలోగల విలేకరుల కాలనీ సమీపంలో ప్రభుత్వ స్థలంపై కన్నేసిన కొంతమంది భూ బకాసురులు ప్రభుత్వ భూమిపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఈ సీసీ కెమెరాలపై పలు పత్రికల్లో వార్తలు ప్రచురించినప్పటికీ కూడా రెవెన్యూ, పోలీస్ అధికారుల్లో కానీ ఎటువంటి చలనం లేదు. విషయంపై అధికారులకు స్థానికులు విన్నవించినా ఫలితం మాత్రం శూన్యం. ఈ సీసీ కెమెరాలు ప్రభుత్వ స్థలం, కాలనీ సమీపంలోనే బుడగ జంగాల కాలనీ ఉంటున్నట్లు సమాచారం. కాలనీలో మహిళలు కాలకృత్యాలు చేసుకోవడానికి వచ్చిన మహిళలను టార్గెట్ చేసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే విధంగా కెమెరాలను అమ ర్చారని కాలనీ మహిళలు భయపడుతున్నారు. స్థలం వైపు వెళుతున్నట్లు ఇది గమనించిన కొంతమంది మహిళలను ఇబ్బంది పెట్టడానికే ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారంటూ గతంలో పోలీసులకు ఈ సీసీ కెమెరాలపై ఫిర్యాదు కూడా ఇవ్వడం జరి గింది. అధికారులు మాత్రం పట్టించకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సీసీ కెమెరాలు అమర్చిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పేదలకు 500 మందికి చీరల పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా అనకాపల్లి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కర్‌రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్, పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కెకెవివి నారాయణరావు పాల్గొన్న సమావేశానికి కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య నాయకుల సమక్షంలో నాగ జగదీశ్ 41 కేజీల కేక్‌ను కట్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి నీలాబాబు, కోట్ని బాలాజీ, కోట్ని రామకృష్ణ, దంతులూరి రాజాబాబు, కాయల మురళి, మల్ల గణేష్, దాడి అప్పారావు, విల్లూరి రమణబాబు, బుద్ద భువనేశ్వరరావు, బొడ్డేడ మురళి, కర్రి మల్లేశ్వరరావు, దొడ్డి జగదీష్, సాలాపు నాయుడు, గుడాల సత్యనారాయణ, కాయల ప్రసన్న, కోట్ని ఉమా, బీశెట్టి హేమ, శంకర్ల పద్మలత, వేదుల సూర్యప్రభ, కొణతాల రత్నకుమారి, బొమ్మల దేవి తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెద్దిరెడ్డి శ్రీను, బత్తిన అచ్చిరాజు, వల్లా విలియం కేరి, లెక్కల గోవింద నాయుడు, కట్ట శ్రీను, జూరెడ్డి ప్రసాద్, గుల్ల నాగరాజు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, రాజాన అది, ముంజులూరి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం తెలుగు తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో కేక్ కటింగ్ చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు, రొట్టెలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు వేచలపు భాస్కరరావు, సుంకర బాబ్జి, జానకి హరిబాబు, బత్తుల అప్పారావు, తంగేటి శ్రీను, ఎంపీటీసీ పీవీ సూర్యరావు, తిరుమలరావు, గురయ్యా దొర, కసిరెడ్డి ఏసు, వివిధ గ్రామాలకు చెందిన తెదేపా జనసేన నాయకులు పాల్గొన్నారు.

చింతూరు: మండల టీడీపీ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 40వ పుట్టినరోజు వేడుకలు చింతూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేని నరసింహారావు, తెలుగు యువత అధ్యక్షులు గడ్డం సురేష్ కుమార్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శీలం తమయ్య, బీసీ సెల్ అధ్యక్షులు ఆకోజు నూకచారి, మండల నాయకులు వాస శ్రీరామ్ మూర్తి రెడ్డి, కట్ట శంకర్, పసుపులేటి సల్మాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని తెదేపా చింతపల్లి మండల నాయకులు అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ (41)వ జన్మదిన వేడుకలను మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు టెంట్ హౌస్ వద్ద ఏర్పాటుచేసిన లోకేష్ జన్మదిన వేడుకల కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు, అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణంలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గొల్లూరి మంగు, మొట్టడం వెంకటరమణ, బేతా నాగు, మర్రి మంగ్లు, వంతల గణపతి, చిందాడ చిన్న, గోవింద్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకులను జీవీఎంసీ 96 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు మంగళవారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కార్పొరేటర్, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు కేకు కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షుడు వేగి పరమేశ్వరరావు, యువనేత పీలా జితేంద్ర, నాయకులు కోరుబిల్లి సుందర్రావు,

గణేష్, అచ్చం నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే జీవీఎంసీ 93వ వార్డు పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు.

చీడికాడ: మండలంలోని దండిసురవరం గ్రామంలో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోతల

చిన్నంనాయుడు, బొబ్బది తాతారావు, కొల్లి సూరినాయుడు, దారపు పెద్దినాయుడు, పైలా ముత్యాలనాయుడు, వేపాడ నాగేశ్వరరావు, కొల్లి పైడింనాయుడు, గౌరీపట్టపు నానాజీ, జాజిమొగల గణేష్, కురసాల రమేష్, వేపాడ భూలోక, కోన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి కేక్ కట్ చేశారు. అనంతరం కోతలగుట్టలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మాజీ ఎంపీ సోడే రామయ్య ఆధ్వర్యంలో పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎడవల్లి భాస్కర్ రావు, బరపాటి ప్రకాష్, గడేసుల రంజిత్, ఎండి షరీఫ్, కూనవరం వైస్ ఎంపీపీ బండారు సాంబశివ, సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, బుడుగుల బద్రి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను రంప చోడవరంలో ఆ పార్టీ నాయకులు రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు గొర్లె సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలకు రోగులకు సుమారు 250 మందికి బ్రెడ్ ఫ్రూట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కారం సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి అనంత మోహన్, మాజీ మండల అధ్యక్షుడు ఆడబాల బాపిరాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు సిద్దా వెంకన్న దొర, మండల బిసి సెల్ అధ్యక్షుడు బొడ్డేటి వీరబాబు, చక్రవర్తి, సాదాల సత్యవతి, సంకురు పెంటమ్మ, పండా రాజు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 41వ జన్మదిన వేడుకలు పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో గిరిజనుల ఇలవేలుపు ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ ఆలయం వద్ద లోకేష్ బాబు ఆరోగ్యం సక్రమంగా ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యకర్తలతో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం, రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి కొట్టగుల్లి రమేష్ నాయుడు, గంగ పూజారి శివకుమార్ డప్పోడి వెంకటరమణ, పాడేరు జిమాడుగుల మండల అధ్యక్షులు కోడి రామనాయుడు వంతల కొండలరావు, సుమన్, అశ్విన్ కుమార్,జి రామ్ నాయుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: గాజువాక నియోజకవర్గం 87వ పరిధిలో వడ్లపూడి నిర్వాసిత కాలనీలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ మరియు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ విశాఖజిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్) పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. అనంతరం కె.రామరాజు ఆర్థిక సహాయంతో వార్డు కమిటీ ఆధ్వర్యంలో వడ్లపూడి లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఏసి, కుర్చీలు, వీల్ చైర్ విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజాన రాజు జిల్లా కార్యదర్శులు కర్రి కన్నారావు, డి. వి అప్పారావు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, పావాడ రమణ మూర్తి, సిరిసపల్లి బాబురావు, డి. వి సూరిబాబు, ద్రోణాద్రి అప్పలనాయుడు,బొడ్డా సన్యాసి,జీవీ రమణ,దుగ్గపు రాజేంద్రప్రసాద్,, భాగ్యలక్ష్మి, దాలయ్య, ఏటీఎన్ మూర్తి, జాన్ రమేష్, ఎస్. అప్పారావు, సైకిల్ షాప్ రాజు, అప్పలనాయుడు, ఈశ్వరావు,ఆటో సూరిబాబు, పెంటయ్య,ఈ. దేముడు, అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా నిధులు విడుదల

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా విశాఖపట్నం జిల్లా నుంచి 2,59,231 మంది మహిళలు రూ.177.52 కోట్ల మేర ఆర్థిక లబ్ధి పొందారు. వరుసగా నాలుగో ఏడాదికి సంబంధించిన నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ వేదికగా జరిగిన కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా జమ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఇతర అధికారులు భాగస్వామ్యమయ్యారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన రూ. 177.52 కోట్ల మొత్తాన్ని చెక్కు రూపంలో జిల్లా రెవెన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ శోభారాణి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె. రాజుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో భాగంగా శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడారు.నగరాల కార్పొరేషన్ ఛైర్పర్సన్ పిల్లా సుజాత, కార్పొరేటర్లు, డీఆర్డీఏ పీడీ శోభారాణి, ఇతర అధికారులు, పలువురు మహిళా లబ్ధిదారులు మీసాల లక్ష్మి, ఆనందపురం, గందవరపు పార్వతి పాల్గొన్నారు.

ఆర్ఎస్‌డీపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోరాడ

విశాలాంధ్ర - పద్మనాభం: మాజీ మంత్రి ఆర్ఎస్‌డిపి అప్పల నరసింహరాజు జన్మదినం సందర్భంగా వారి స్వగ్రామం పాండ్రంకి గ్రామంలో వారింటికి వెళ్లి పూలమాలవేసి శాలువాతో సత్కరించి భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డి ఎ ఎన్ రాజు, రాష్ట్ర చేనేత సాధికార కమిటీ సభ్యులు వానపల్లి సత్య, రాష్ట్ర చెట్టు బలిజ సంఘం అధ్యక్షులు అంగటి రాము, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, సెక్రెటరీ సోడి పిల్లి నారాయణరావు, బుద్దల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి, నియోజకవర్గం వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గుండు చిన్నబాబు పాల్గొన్నారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి అబ్రహంకి లేదు

విశాలాంధ్ర - అరకులోయ: టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహంకు లేదని టిడిపి అరకు నియోజకవర్గ సమన్వయకర్త సివేరి దొన్ను దొర అన్నారు. మంగళవారం ఆయన తమ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా అబ్రహం కుటుంబానికి సహాయ సహకారాలు అందించింది అన్నారు. 2009లో మొట్ట మొదటిగా సివేరి సోమకు అరకు నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఆయన గెలుపునకు సహకరించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. అలాగే 2014లో సోమ అరకు నుండి టీడీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు కానీ టీడీపీ అధినేత తన సేవలను గుర్తించి ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియ మించింది అన్నారు. కొన్ని అనివార్య కారణం వలన మాజీ ఎమ్మెల్యే సోమ మరణాంతరం కూడా సోమ కుటుంబానికి అండగా ఉంటూ, సోమ స్థానంలో అబ్రహం ఉమ్మడి రాష్ట్రాల ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియమించడం జరిగిం దన్నారు. అలాగే ఆ కుటుంబానికి సహాయానిది కింద టిడిపి పార్టీ తరఫున కోటి రూపాయలు ఇచ్చినట్టు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ నుండి ఇన్ని సహాయ సహకారాలు పొంది పార్టీ అధ్యక్షుడుపై టికెట్ ఇవ్వలేదని నెపంతో తమ అనుచరులతో బురదజల్లే కార్యక్రమం చేయడం సరి కాదని ఆయన హెచ్చరించారు. అబ్రహం కు దమ్ముంటే నాతో పోటీ చేసి నీ సత్తా చాటుకో అని సవాలు విసిరారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టె పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దలబుడు సర్పంచ్ పెట్టేలి దాసు బాబు, ఎంపీటీసీ ఎల్.బి భీమరాజు, నీరజ, శెట్టి లక్ష్మి, కీల్లో ద్రౌపతి, కొమ్ములు నాయుడు, సాయిరాం వార్డు నెంబర్ కిల్లో నాగరాజు తదితరులు పాల్గొన్నారు

స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో ఆడకట్ల

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: అల్లూరి సీతారామరాజు జిల్లా రానున్న అరకు అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ముంచింగిపుట్ మండలం సుజనకోట పంచాయితీ కేంద్రంలో నివాసం ఉంటున్న ఆడకట్ల వైకుంఠరావు అలియాస్ అర్జున్ పోటీచేస్తున్నట్లు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ముంచింగిపుట్ మండల పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పెదబయలు మండలం వనభంగి పంచాయితీ కేంద్ర గ్రామానికి చెందిన తాను గత 20 సంవత్సరములుగా ముంచింగిపుట్ మండలం సుజనకోట పంచాయితీ కేంద్ర గ్రాములో కుటుంబంలో జీవిస్తున్నానని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతం నుండి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ప్రతి ఒక్క ఎమ్మెల్యేలు శాసనసభలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏనాడు గొంతెత్తి మాట్లాడిన దాఖలాలు లేవని దీనిని దృష్టిలో పెట్టుకుని ఒక విద్య నేతగా గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా రానున్న 2020 సంవత్సరం అరకు నియోజకవర్గానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగాలని నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందితే కుల మతాలకు అతీతంగా పనిచేస్తానని, జీవో నెంబర్ 3, 1/70 చట్టం అమలుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అంతకుముందు సుజన కోట పంచాయతీ కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి నాగేశ్వరావు, గ్రామస్తులు ప్రభాకర్, శరత్, మోహన్, శంకర్, బుజ్జి, నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోడీ పథకాలన్నీ శాశ్వతమైనవి

బీజేపీ పెందుర్తి కన్వీనర్ గొర్లె

విశాలాంధ్ర - పెందుర్తి: ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్ని శాశ్వతమైనవని, వాటిని ఎవరు తొలగించలేరని భారతీయ జనతా పార్టీ పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు తెలిపారు. సబ్బవరం మండలం ఎల్లుపి గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉప సర్పంచ్ మంగు నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో రామునాయుడు మాట్లాడుతూ గ్రామాలలో అర్హత కలిగి సంక్షేమ పథకాలు అందుకోకుండా ఏ ఒక్కరూ మిగిలిపోకూడదనే లక్ష్యంతో వికసిత భారత సంకల్ప యాత్రలు చేపట్టి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో వైద్యాలయాలు ఏర్పాటు చేసి 14 రకాల టెస్టులు 105 రకాల ఔషధాలు ఇంటింటికి అందజేస్తున్నారని తెలిపారు. ఆయుష్మాన్ భవ కార్డులను ప్రతి ఒక్కరికి అందజేసి ఐదు లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయాలను అందిస్తున్న ఘనత మోడీ సర్కారుకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు నిర్మించుకునే వారికి 1.8 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నారని వెల్లడించారు. 18 ఏళ్లు నిండిన యువతి యువకులు అందరికీ ఉపాధి కల్పించే లక్ష్యంతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు నెలకొల్పి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు భారతీయ జనతా పార్టీ బీసీ మోర్చా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కంచిపాటి సన్యాసిరావు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

అమేజాన్ బిజినెస్ సేకరణ పరిష్కారాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జీఎస్టీ సదుపాయం గల ఉత్పత్తులు, వినూత్న ఫీచర్స్, ఆఫ్టర్ సేల్స్ కస్టమర్ సపోర్ట్ వంటి అతి పెద్ద ఎంపికతో భారతదేశంవ్యాప్తంగా లక్షలాది బిజినెస్ కస్టమర్స్ యొక్క కొనుగోళ్ల అవసరాలను తీర్చడాన్ని అమేజాన్ బిజినెస్ కొనసాగించింది.

ఈ రోజు, అమేజాన్ బిజినెస్ అన్ని రకాల వ్యాపారాల కోసం ఏకైక వేదికగా మారి తమ సేకరణ అవసరాలను సరళం చేసింది. 2017లో ప్రారంభమైన అమేజాన్ బిజినెస్ కు కస్టమర్స్ లో 150 శాతం పెంపుదల కలిగింది.

టయర్ 2, 3 నగరాలు ఈ అభివృద్ధిలో అత్యధిక భాగం కలిగి ఉన్నాయి. ఈ రోజు, 65 శాతం కొనుగోలు చేసే కస్టమర్స్ లో 55 శాతం మంది చిన్న పట్టణాలకు చెందిన వారు.

గత 6 ఏళ్లల్లో, బిజినెస్ కస్టమర్స్ కోసం ఆండ్రాయిడ్ ఐఓఎస్ అనుకూలమైన మొబైల్ యాప్ ద్వారా సేకరణను సరళం చేయడానికి ఖర్చులను తగ్గించడానికి అమేజాన్ బిజినెస్ ఎన్నో ఫీచర్స్ ను చేర్చింది.

మార్మోగిన రామనామం

విశాలాంధ్ర - చింతూరు: అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశమంతటా పండగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం నుండి కుంట గ్రామం రామనామంతో మారుమోగింది. అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారం చూడ్డానికి వేలాదిమంది భక్తులు కుంటలో పోటెత్తారు. దేవాలయానికి తరలి వచ్చిన శ్రీ రామ భక్తులకి శ్రీ మాణికేశ్వర్ ట్రస్ట్ సభ్యులు, సంఘ్ పరివార ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గోపాల్ నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

మధురవాడ: జీవీఎంసీ 5,7వార్డులలో గల పలు రామ మందిరాలలో సోమ,మంగళవారాలు సీతారామ,లక్ష్మణ,ఆంజనేయ ఉత్సవ విగ్రహాల ఊరేగింపుతో పాటు ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణలు జరిగాయి. భారతదేశ చరిత్రలోనే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా బొట్టవానిపాలెంలో గల శ్రీ కోదండ రామాలయంలో గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. 5,7వార్డు ల లో గల రామాలయాలలో ఉత్సవాలకు విగ్రహాల ఊరేగింపులు, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో మధురవాడ ప్రాంతం రామ నామస్మరణతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

ఆరోగ్య సిబ్బందికి అవగాహన సదస్సు

విశాలాంధ్ర - రంపచోడవరం: గర్భిణీలు, బాలింతలకు వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ పద్ధతులకు సంబంధించి స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం ఐటీడీఏ సమావేశపు హాల్‌లో ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఫోన్ కాల్స్ ద్వారా సేవలను గుర్తు చేస్తూ లబ్ధి పొందే విధంగా సేవలు అందించటం జరుగుతుందని మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం అండ్ హెచ్ఓ డా.ప్రకాశం, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

రంప చోడవరంలో మహిళా ఓటర్లే కీలకం

విశాలాంధ్ర - రంపచోడవరం: రంప చోడవరం నియోజక వర్గం ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం మహిళా ఓటర్లే అధికం. పురుషుల ఓట్లు 1,30,772 కాగా మహిళలు ఓట్లు 1,44,183, ఇతర ఓట్లు 15 వెరసి నియోజక వర్గం 11 మండలాల్లో మొత్తం 2,74,970 మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. మొత్తం రంప చోడవరం నియోజక వర్గంలో 399 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మరో పక్క రాజకీయ పార్టీలు కూడా బలమైన అభ్యర్థులు కోసం కసరత్తు చేస్తున్నారు. ఒకప్పుడు టీడీపీకి కంచుకోటగా ఉన్న రంప చోడవరం నియోజక వర్గం స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నియోజకవర్గ ప్రజలు గెలిపిస్తూ వస్తున్నారు. నియోజక వర్గాల విడదీతతో ఓటర్ల నాడి ఏంటనేది ప్రశ్నార్థకంగా మారింది.

రాష్ట్రంలో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ విస్తరణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: దేశంలోనే అతిపెద్ద ఎస్ఎఫ్బీ, వినూత్న బ్యాంకింగ్ సొల్యూషన్స్లో అగ్రగామిగా ఉన్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఏయూ ఎస్ఎఫ్బీ) తన రెండో శాఖను విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీలో ప్రారంభించింది. ఈ లాంచ్ నగరానికి యొక్క లక్ష్య ఆఫర్ లను మరియు దక్షిణ భారతదేశం అంతటా అందుబాటు సాంకేతిక ఆధారిత ఆర్థిక సేవలను అందించడానికి నిబద్ధతను సూచిస్తుందని ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ టిబ్రేవాల్ చెప్పారు. విశాఖపట్నం ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ యొక్క విస్తరించిన నెట్వర్క్కు గణనీయమైన దోహదం చేస్తుందన్నారు. షిప్పింగ్ ఉక్కు వంటి రంగాలతో పాటు తూర్పు నౌకాదళం యొక్క ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న వైవిధ్యమైన పారిశ్రామిక స్థావరంతో ఈ నగరం, సమ్మిళిత వృద్ధి కోసం అన్ని విభాగాల వినియోగదారులకు సేవలందించాలనే ఎయు ఎస్ఎఫ్బి యొక్క మిషన్తో అనుసంధానించబడిందన్నారు.

గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌కి విశేష ఆదరణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలోని అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ శాంసంగ్, తాము ఇటీవల విడుదల చేసిన ప్రతిష్ఠాత్మక గెలాక్సీ ఎస్ 24 సిరీస్ రికార్డ్ స్థాయి లో ప్రీ-బుకింగ్‌లను పొందిందని, ఇది అత్యంత విజయవంతమైన ఎస్ సిరీస్‌గా నిలిచిందని ఈరోజు ప్రకటించింది. మూడు రోజుల క్రితం అంటే, జనవరి 18న దేశంలో ప్రీ-బుకింగ్‌లు ప్రారంభమైనప్పటి నుండి భారతదేశంలోని 250,000 కంటే ఎక్కువ మంది కస్టమర్‌లు గెలాక్సీ ఎస్ 24 స్మార్ట్‌ఫోన్‌ను ఆర్డర్ చేసారు. పోల్చి చూస్తే, గతంలో శాంసంగ్, భారతదేశంలో మూడు వారాల వ్యవధిలో దాని గెలాక్సీ ఎస్ 23 సిరీస్ కోసం 250,000 ప్రీ-బుకింగ్‌లను పొందింది.

ప్రజా సంక్షేమమే చంద్రబాబు, పవన్ లక్ష్యం

విశాలాంధ్ర - కోటవురట్ల: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే చంద్రబాబు పవన్ కళ్యాణ్ లక్ష్యమని తెదేపా జనసేన నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో తెదేపా జనసేన సంయుక్తంగా ముద్రించిన 2024 సం. క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలయిక తో జగన్ గుండెల్లో ఓటమి భయం పట్టుకుందన్నారు. మరో 80 రోజుల్లో సైకో పాలన అంతం కాబోతుందని జోష్యం చెప్పారు. త్వరలో ప్రజల ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జానకి శ్రీనివా సరావు, పీవీ సూర్యరావు, గురయ్య దొర, బత్తుల అప్పారావు, కసిరెడ్డి ఏసు, జనసేన మండల నాయకులు బద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట నియోజకవర్గంలోని కోటవురట్ల మండలానికి చెందిన పలువురు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గెడ్డం బుజ్జి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే. శివ, బి. శంకర్, మురళి, లోవరాజు, సత్తిబాబు, రాజబాబు, సురేష్, బాబురావు తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

సీనియర్ ఐఏఎస్ అధికారి పియుష్ కుమార్

విశాలాంధ్ర - యస్. రాయవరం : కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ ఐఏఎస్ అధికారి పియుష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం ఎస్. రాయవరంలో విసిత్ భారత్ సంకల్ప యాత్ర అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వయం ఉపాధి, వ్యవసాయం తదితర రంగాలలో ప్రజలు అభివృద్ధి చెందేందుకు పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు ఈ పథకాలు సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొన్ని పథకాలను అమలు చేయడం జరుగుతుందని వివరించారు. అంతకుముందు జిల్లా అధికారులు ఏర్పాటు చేసిన వివిధ శాఖలకు చెందిన స్టాల్స్ ను పరిశీలించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. సభా ప్రాంగణం సమీపంలో కొబ్బరి మొక్కలను నాటడం జరిగింది సభను విజయవంతం చేసినందుకు అధికారులను అభినందించారు విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. లబ్ధిదారులతో వారికి జరిగిన లబ్ధి పై మాట్లాడించారు. జిల్లా ప్రగతిని అనకాపల్లి జాయింట్ కలెక్టర్ జాహ్నవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయరాం, డిపిఓ శిరీష రాణి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మహేష్ జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ మంజుల వాణి, జడ్పిటిసి కాకర దేవి, వైస్ ఎంపీపీలు బొలిశెట్టి గోవిందరావు, చోడిపల్లి అప్పన్న, స్థానిక సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాజకీయ లబ్ధి కోసమే అయోధ్య వేడుకలు

- కాంగ్రెస్ నేత చింతా మోహన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అయోధ్యను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సబబు కాదు అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి చింతా మోహన్ పేర్కొన్నారు. ఆయన మంగళ వారం డాబా గార్డెన్స్ లో గల వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో పేదరికం, ధరల పెంపు, నిరుద్యోగం వంటి సమస్యలు విలయ తాండవం చేస్తున్న నేపథ్యంలో బీజేపీ అయోధ్యను ఉపయోగించుకుని రాజకీయాలు చేస్తుంది అని మండి పడ్డారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. బ్లాక్ మనీ నుంచి ప్రతి కుటుంబానికి 15లక్షలు ఇసామన్నారని,, 15 రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. రాహుల్ గాంధీ పాద యాత్ర ను అస్సాం లో అడ్డుకోవడం దురదృష్ట కరమన్నారు. రాష్ట్రంలో అంగన్ వాడి సిబ్బందిపై దమన కాండ

అమానుషమన్నారు. ఏపీ రాజకీయాల్లో ఒక్కసారిగా పెను మార్పులు వచ్చాయన్నారు. దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుంది అన్నారు. కాపులు రిజర్వేషన్లు, రాజ్యాధికారం కావాలి అంటే కాంగ్రెస్ వైపు రావాలి అని పిలుపు ఇచ్చారు. మెగా స్టార్ చిరంజీవి కాంగ్రెస్ లోనే వున్నారు, ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలి అని కోరారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్, న్యాయవాది గారా సూర్యా రావు పాల్గొన్నారు.

ఏయూ వీసీతో అంబేద్కర్ వర్సిటీ వీసీ భేటీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.ఆర్.రజని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రెండోసారి వీసీగా నియమితులు కావడం పట్ల అభినందించారు. యూనివర్సిటీలకు సంబంధించిన పలు విషయాలు వీరు ఈ సందర్భంగా చర్చించారు.

కేఎన్ పురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - ఎటపాక : నెల్లిపాక పిహెచ్సి పరిధిలో రాయన్నపేట సచివాలయం పరిధిలోని కే ఎన్ పురం ఆశ్రమ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సర్పంచ్ అలివేలు, ఎంపీటీసీ వెంకటరమణ, స్పెషలిస్ట్ గా.డా. శేషికల, డా. సాయి కిషోర్, డా. సాయి కిషోర్, డా. ప్రతుష్, డా. విష్ణు ప్రియలు హాజరయ్యారు. పలువురు రోగులను పరీక్షించి మందులు అందించారు.డి. అరుంధతి, సూపర్వైజర్ సీతమ్మ , ఎం. ఎల్. హెచ్. పి. , ఏ. ఎన్. ఎం. హెల్త్ అస్సిటెంట్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధిలో 24 వ వార్డు 27 వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ మంగళ వారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో 24వ వార్డు ఇంచార్జ్ ఏకశివ, 27వ వార్డు ఇంచార్జ్, జిల్లా కమిటీ సభ్యురాలు కొణతాల వరలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బ లక్ష్మీ, వైస్ చైర్మన్‌లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో హుండీ లెక్కించగా 1,03,477 రూపాయలు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. శ్రీ హరి సేవకులచే దేవస్థాన ఉత్సవ కమిటి చైర్మన్ కందర్ప గౌరీ శంకర్, ఆలయ అర్చకులు జి.శాంతా రామాచార్యులు పర్యవేక్షణ లో హుండీ లెక్కింపు జరిపామన్నారు. ఈ కార్యక్రమంలోఎన్. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని కొరుప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో గుడివాడ, బంగారమ్మ పాలెం, రేవు పోలవరం, తిమ్మాపురం, కొరుప్రోలు గ్రామాల్లో విద్యుత్ లైన్ మరమ్మతులు నిమిత్తం ఉదయం రెండు రోజులు ఉదయం ఎనిమిది గంటల నుండి నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈపీడీసీఎల్ ఈ ఈ కే రాజశేఖర్ వెల్లడించారు. ప్రజలు సహకరించాలని అభ్యర్థించడం జరిగింది.

ఎన్ఎస్ఆర్ఐటిలో ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ అండ్ ఇండస్ట్రీ 4.0" ప్రయోగశాల ప్రారంభం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని సొంట్యాం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో అత్యాధునిక సాంకేతిక సౌకర్యాలు కలిగిన "సెంటర్ ఫర్ ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ అండ్ ఇండస్ట్రీ 4.0" ప్రయోగశాల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శంభు ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలో తీసుకుంటున్న అనేక అంశాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాజా మురగన్ దాస్, విహాన్ ఎలక్ట్రిక్స్ టెక్కీబోట్ సంస్థల ఫౌండర్ అండ్ సీఈవో యన్.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పాయకరావుపేటలో నాయకులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవవరపు ఆనంద్ కుమార్, కలిగట్ల శ్రీను, సుంకర సూరిబాబు, గొల్లపల్లి నాగు, తలారి రాజా, భజంత్రీల శివ, ముత్తి జగదీష్ , చొక్కా శ్రీను, పడాల కోటి, వంకా రమణ, బొంది రమణ, కోడూరు నూకరాజు, గంటా థామస్, యల్లపు భద్రం, అడపా మనీష్ తదితరులు పాల్గొన్నారు.

గంపల చినరాజును పరామర్శించిన టిడిపి నాయకులు



విశాలాంధ్ర - పాయకరావుపేట: ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ దళిత నాయకులు గంపల చినరాజును టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించారు. పట్టణములోని రాజీవ్ నగర్ కోలనీలో నివాసం ఉంటున్న చినరాజు ఇంటికి వెళ్లి నాయకులు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, పల్లా విలియం కేరీ, ఎంపిటిసి కశింకోట సత్తిబాబు, కట్ట శ్రీను, లెక్కల గోవిందు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, చిరుకూరి పేర్రాజు, కుందూరు కుమార్, దువ్వు శ్రీనివాస్, ముంజులూరి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

త్రినాధపురంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ



విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 62వ వార్డు త్రినాధపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా మహిళలకు బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు, యూనిట్ ఇన్చార్జిలు డొప్ప సన్యాసిరావు, అన్నెపు చంద్రశేఖర్, కె.కోరుబిల్లి రాము, సేనాపతి, రాము, నాయుడు, ఏ రాజా బాబు, సన్నాటి లక్ష్మి, వరలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు కొట్టు...ఇల్లు కట్టు

1/70 చట్టానికి రెవెన్యూ అధికారులు తూట్లు పై స్థాయి అధికారులకు తెలియనివ్వకుండా చేతి వాటం

విశాలాంధ్ర - పాడేరు: పాడేరు జిల్లా కేంద్రంలో గిరిజనేతరుల గృహ నిర్మాణాలు రెవిన్యూ అధికారుల అండ దండలతో సాగుతుంది అంతే నమ్మలేక పోతున్నారా...? ఎవరు కాదనా ఇదే పచ్చి నిజం.. డబ్బులు కొట్టు - ఇల్లు కట్టు 1/70 చట్టానికి పాడేరు రెవిన్యూ అధికార్లు, సిబ్బందే తుట్లు పొడుస్తున్నారనే నినాదం ఇక్కడ బాగా వినిపిస్తోంది. ఇందుకు ఉదాహరణ.. పాడేరు పట్టణంలో మసీద్ వెనుకాల ఓ గిరిజనేతర మహిళ రెండవ స్లాబ్ వెయ్యడానికి సకల ఏర్పాట్లు చేసుకొంటే దానికి పాడేరు తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఒక ఎంఆర్ఐ - ఒక విఆర్ఓ ఏకంగా చేతి వాటం ప్రదర్శించి డబ్బులు తీసుకుని దగ్గరుండి రెండవ స్లాబ్ వేయించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మరో విశేషమేమిటంటే తహసీల్దార్‌కి కనీసం పంచాయతీ కార్యదర్శికి గాని, పంచాయతీ సెక్రెటరీకి గాని తెలియనివ్వక పోవడం రెవిన్యూ సిబ్బంది పని తీరు ఎంత విడ్డూరంగా ఉందో అర్థం అవుతుంది. ఎవరికి దొరికినంత వారు దోచుకొంటూ గిరిజన ఉద్యోగులై ఉండి కూడా మన హక్కులు, చట్టాలను కాలరాస్తున్నారంటే వ్యవస్థ ఎంత దిగజారి పోయిందో, రాబోయే రోజుల్లో కాసులకు కక్కుర్తి పడి వీరే గిరిజన జాతికి రాబందులుగా మారబోతున్నారని భయం వేసే పరిస్థితి నెలకొంది. 1/70 దోచుకొనే దొంగలు వద్దారని ఆ నోటా -ఈ నోటా వినిపిస్తే దొంగలు భుజాలు తడుముకొన్నట్లు ఒకరినొకరు నాలుక కరుచు కోవడం మొదలు పెట్టారు. ఇప్పటికైనా ప్రజా సంఘాలు, మేధావులు ఇటువంటి అధికారుల పై దండ యాత్ర చేయకపోతే రాబోయే రోజుల్లో గిరిజనుల మనుగడ ప్రశ్నర్థకమే స్పందిస్తారో లేదో చూడాల్సిందే...?

గిరిజనేతర మహిళా వెనుక వి.మాడుగుల రెవిన్యూ శాఖ డీటీ హస్తం

పాడేరు మండల కేంద్రంలో మసీదు వెనకాల ఓ గిరిజనేతర మహిళా 1/70 చట్టానికి తుట్లు పొడుస్తున్నట్లు దర్జాగా రెండవ స్లాబ్ వేయడం వెనుకాల వి మాడుగుల మండలం కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న వారి హస్తం తోనే పాడేరు తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఓ ఎం ఆర్ ఐ - ఓ వి ఆర్ ఓ చేతులు జతకలిపి డబ్బులు తీసుకోని దగ్గరుండి స్లాబ్ వేశారని పాడేరు తహసీల్దార్ కార్యాలయంలో ఆరోపణలు వినిపించడం కొసమెరుపు.

ముగిసిన అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - రాంబిల్లి: తమ డిమాండ్ల సాధనకోసం 42 రోజులుగా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల సమ్మె ముగిసింది. సోమవారం రాత్రి ప్రభుత్వంతో జరిపిన చర్చలు ఫలవంతం కావడంతో సమ్మె ముగిసినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముదు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు మండల తాశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు, ఆయాలు విజయ చిహ్నం చూపిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముదునాయుడు మాట్లాడుతూ అంగన్వాడీలు 42 రోజులు పోరాటంతో ఎట్టకేలకు ప్రభుత్వం అంగన్వాడీ నాయకులతో జరిపిన సఫలం అయ్యాయని, 11 డిమాండ్లలో, పది డిమాండ్లకు ప్రభుత్వం యూనియన్ నాయకులు మధ్య చర్చలు జరిగి ఒప్పుకోవడం జరిగిందని అన్నారు.

హుకుంపేట: అంగన్వాడీల సమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం అంగీకారం తెలపడం తో మంగళవారం మండల కేంద్రంలో అంగన్వాడీలో విజయానందంలో మునిగితేలారు. ఒకరినొకరు మిఠా యిలు తినిపించుకుంటూ, టపాసు లు కాల్చుతూ దింసా నృత్యాలు చేస్తూ ఆనందంలో మునిగి తేలారు. ఈ సందర్భంగా అంగన్వాడీల మండల నాయకులు కృష్ణవేణి అప్పల కొండమ్మలు మాట్లాడుతూ 42 రోజు లుగా అంగన్వాడీలను వైసీపీ ప్రభు త్వం అధికారులు ఉద్యోగులను తీసే స్తామని వెరవకుండా ఎన్నో బెదిరిం పులు బెదిరించిన భయపడకుండా ఎన్నో కష్టనష్టాలు ఓర్చి సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోరాటం ఫలించిందన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండ లరావు, తడిగిరి వైస్ సర్పంచ్ కిలో రామారావు, సిఐటియు మహిళా నాయకురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: గడచిన 43 రోజులపాటు అవిశ్రాంతంగా పోరాడిన అంగన్వాడీలు ఎట్టకేలకు విజయం సాధించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై గడచిన 43 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు ప్రభుత్వం హామీలను నెరవేరుస్తామని ప్రకటించడంతో మంగళవారం సమ్మె విరమించారు. విజయం సాధించిన అంగన్వాడీలు స్థానిక ఆర్ అండ్ బి ఆవరణలో సీఐటీయూ, గిరిజన సంఘం నాయకులతో కలసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకుడు సాగిన చిరంజీవి పడాల్, అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి పాంగి పెంటమ్మ, లక్ష్మి, చెల్లయమ్మ, నీలమ్మ, రత్నం, వరలక్ష్మి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

అనంతగిరి: అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో 42 రోజులుగా సమ్మె చేసి పోరాడి తమ డిమాండ్లను సాధించి విజయ ఉత్సవ ర్యాలీ గిరిజన సంఘం కార్యాలయం నుండి సీడీ పీవో కార్యాలయం వరకు ర్యాలి నిర్వహించారు. తిరిగి విధుల్లో చేరిన సందర్భంగా మండల కేంద్రంలో గిరిజన దీంస నృత్యం చేస్తూ ఆనందోత్సాహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంతగిరి జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ 42 రోజులుగా మీరు పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించిన అంగన్వాడీలకు విప్లవ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య, నాగులు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు పి మంజుల, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జీ కళావతి, కొర్రా లక్ష్మీ, కమిడి లక్ష్మీ, సాగర సుమిత్ర, కన్యాకుమారి, చిలకమ్మ, శాంతి, అరుణ కుమారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: అంగన్వాడీల సమ్మె విరమించుటకు ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్లకు సంబంధించి జీవో విడుదల చేయని పక్షంలో అంగన్వాడీలు ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె లోకనాథం పిలుపునిచ్చారు. మండల కేంద్రం శివాలయం లో మంగళవారం నిర్వహించిన అంగన్వాడీల విజయోత్సవ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ కు ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చాలని వివిధ రకాలుగా నిరసన తెలిపిన స్పందించలేదన్నారు . సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల్లో భాగంగా ప్రభుత్వం ఆమోదించిన డిమాండ్లకు ప్రభుత్వం జీవో విడుదల చేయాల్సి ఉందన్నారు జాప్యం చేస్తే తిరిగి ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పెందుర్తి: రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సాగించిన పోరాటం అందరికీ ఆదర్శప్రాయమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీఉల్లా అన్నారు. సమ్మె విరమించి విధుల్లో చేరిన అంగన్వాడీ కార్యకర్తలు పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న షఫీ ఉల్లా అంగన్వాడీ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, వత్తిడి తెచ్చినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా నెల రోజులకు పైగా ఉద్యమం సాగించిన మహిళా మణులు స్ఫూర్తి వంతులని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూనవరం: అంగన్వాడీలు చేసిన 43రోజుల పోరాటం ఫలితంగా ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం అయి దీక్ష విరమించడంతో అంగన్వాడీ లు మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు కొమరం పెంటయ్య,సీ.పీ.ఎం పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, నోముల సత్యనారాయణ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వి. ఆర్. పురం: అంగన్వాడీ వర్కర్లు ఆయాలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సుమారు 43 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేశారు . ఆఖరికి వారి ప్రాణాలను ఫణంగా పెట్టి విజయవాడలో ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వారు కోరిన కోర్కెలను న్యాయ బద్ధంగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో అంగనవాడి వర్కర్లు ఆయాలు తమ సమ్మెను విరమించారు. అంగన్వాడీల సమ్మె సందర్భంగా విజయోత్సవ ర్యాలీని మండల కేంద్రం రేకపల్లి గ్రామంలో వారు నిర్వహించారు. ఆ పార్టీ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ హాజరయ్యారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు పాల్గొన్నారు.

అరకులోయ: అంగన్వాడి కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించటంతో మండల కేంద్రంలోని అంగన్వాడి కార్మికులు మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కై 42 రోజులుగా ముక్కోటి దీక్షతో పోరాడి విజయం సాధించారని వారి పోరాటం మిగిలిన కార్మిక వర్గానికి స్ఫూర్తిదాయకమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వరరావు అన్నారు. సోమవారం రాత్రి జరిగిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్లతో యూనియన్ చర్చలు జరిపి డిమాండ్లు అన్ని అంగీకారం కుదరడంతో సమ్మెను విరమించారని చెప్పారు. మండల కేంద్రంలోని



మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె విజయవంతం కావడంతో దింసా నృత్యాలతో ఆనందాన్ని పంచుకున్నారు. ర్యాలీగా వెళ్లి ప్రాజెక్ట్ ఆఫీసులో జాయినింగ్ లెటర్లు ప్రాజెక్ట్ అధికారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దుర్యోనాగమ్మ, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు, లక్ష్మి, వెంకటలక్ష్మి ట్రెజరర్, నిర్మల అంగన్వాడి ఉద్యమానికి మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలకు ప్రజా సంఘాలకు అభినందనలు తెలియజేశారు.

వి.మాడుగుల: ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో అంగన్వాడిలు గత 42 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించారు. ఈ సందర్భంగా సిఐటియూ డివిజన్ కార్యదర్శి రొంగలి దేవుడునాయుడు, మండల నాయకులు యిరట నరసింహమూర్తిలు మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీలు వెల్ఫేర్ డ్యూటీలో జాయిన్ అయ్యేందుకు వ్యక్తిగత లెటర్స్ ఇవ్వవలసి ఉండగా లెటర్స్ ఇచ్చేందుకు వెళ్లిన వర్కర్స్ నుండి సూపర్వైజర్ లెటర్స్ తీసుకోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోరాటం సందర్భంగా అన్ని ప్రాజెక్టులలోను సిడిపిఓ తీసుకోవడంతో వర్కర్స్ అందరూ ఆందోళన చేయడంతో సిడిపిఓ ఆదేశాల మేరకు ఆందోళన చేస్తున్న వర్కర్ల నుండి దరఖాస్తులు స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జానకి, కార్యదర్శి రామలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.



బొజ్జన్నకొండ రోడ్డుని ప్రారంభించిన మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న బొజ్జన్నకొండ రోడ్డు అభివృద్ధి ఎట్టకేలకు కార్యరూపం దాల్చింది. అనకాపల్లి, సబ్బవరం రోడ్డు నుంచి బుజ్జన్న కొండ వరకు సుమారు 1.1 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి అనకాపల్లి ఎంపీ బీసెట్టి సత్యవతి ఎంపీ లార్డ్స్ నుంచి సుమారు కోటి యాభై లక్షల రూపాయలు నిధులను మంజూరు చేశారు. బొజ్జన్నకొండ సమీపంలో సుమారు ఏడు కోట్ల రూపాయల లైటింగ్, వెయిటింగ్ హాల్, పార్కింగ్ ఏర్పాటు చేశారు. అలాగే సుమారు 1.37 కోట్ల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ రోడ్డును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ బీసెట్టి సత్యవతి తో కలిసి కలెక్టర్ రవి పటాన్ శెట్టి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ. ప్రతిష్టాత్మకమైన బొజ్జన్నకొండకు వచ్చే పర్యాటకుల సౌకర్యం కోసం మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. బొజ్జన్నకొండను సందర్శించేందుకు దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తూ ఉంటారని, వారిని ఆకర్షించేందుకు ఈ ప్రాంతాన్ని మరింత సుందరకరించాలని నిర్ణయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. కాగా ఈ రోడ్డు మీదగా భారీ వాహనాలు పెద్ద సంఖ్యలో ప్రయాణించడం వలన చాలాకాలంగా ఈ రోడ్డు పాడైపోయిందని, ఇకమీదట అలా జరగకుండా భారీ వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అలాగే ఇది పూర్తిగా వ్యవసాయ ప్రాంతం అయినందువల్ల త్వరగా రోడ్లు పాడవకుండా సిమెంట్ రోడ్డు నిర్మించామని తెలియజేశారు. తుమ్మపాల, అనకాపల్లి గ్రామీణ ప్రాంతంతోపాటు ఇతర గ్రామాల ప్రజలు ఈ రోడ్డు మీదుగా ప్రయాణిస్తే త్వరగా గమ్యం చేరుకోవడానికి అవకాశం ఉంటుందని, ఈ రోడ్డు వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి అమర్నాథ్ వివరించారు.

విఎస్‌జిహెచ్ కాంట్రాక్ట్ కార్మికుల జీతాలను చెల్లించాలి

విశాలాంధ్ర-కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు జనరల్ ఆసుపత్రి పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు రెండు నెల జీతాలను వెంటనే చెల్లించాలని స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టర్ లేబర్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యకులు వి. వి రమణ డిమాండ్ చేశారు. జనరల్ ఆసుపత్రి ఆవరణలో నవంబర్, డిసెంబర్ 2023 జీతాలు చెల్లించాలని కోరుతు కాంటాక్ట్ కార్మికులు ధర్నాని మంగళవారం నిర్వహించారు. ఈ ధర్నాలో వి వి రమణ మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏ నెల టైం కి జీతాలు రాలేదని ఆయన విమర్శించారు. కాంటాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో జరిగే పరిణామాలకు స్టీల్ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ధర్నా అనంతరం కార్మికల సమస్యలపైన వినతి పపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో ఎం.నర్సింగ్ రావు .వై .రవణమ్మ . అప్పనర్సమ్మ .శ్రీనివాసు, సంతోష్,దేవిక,తాతారావు. ,నారాయణరావు,వెంకట్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.